# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ ప్రసారార్థం:** 

**విజయవాడ,**
**తేది : 9.10.2018**

విభజన హామీల అమలులో భాగంగా రాష్ట్రంలోని 7 వెనుకబడిన జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజి ప్రకటించింది. కాని దాని కింద చెల్లించాల్సిన నిధులను విడుదల చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణాలోని 9 వెనుకబడిన జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని 7 వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజి అమలు చేస్తామని వాగ్ధానం చేశారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి రాష్ట్రానికి ద్రోహం చేసేలా ప్రతి జిల్లాకు ఏడాదికి రూ. 50 కోట్లు మాత్రమే ఇవ్వడానికి గ్రాంటు ప్రకటించింది. ఇప్పుడు రాజకీయ కారణాలతో కుంటిసాకులు చూపుతూ ఆ నిధులను ఇవ్వడానికి తిరస్కరించింది. రాష్ట్రానికి అన్యాయం చేస్తుంది. తెలంగాణలోని 9 జిల్లాలకు రూ. 450 కోట్లు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది. రాష్ట్రానికి కేంద్రం నుండి రావల్సిన నిధులను రాబట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి